క్లుప్తంగా

రక్తదానం



రక్తదానం చేస్తున్న రామకృష్ణ

అమలాపురం టౌన్: అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన ములపర్తి రామకృష్ణ 37 సార్లు రక్తదానం చేశారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక బుద్దాల నాగరత్నం బ్లడ్ బ్యాంక్‌లో 37వ సారి రామకృష్ణ బుధవారం రక్తదానం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆపదలో ఉన్న అనేక మంది క్షతగాత్రులు, రోగులకు తన వంతుగా రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుంచే రమణారావు ఆధ్వర్యంలో ఈ రక్తదాన కార్యక్రమం జరిగింది.

హోసన్న ప్రార్థనా మందిరం ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న గుడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు

అమలాపురం టౌన్: స్థానిక ఎర్ర వంతెన సమీపంలోని ఎలీమ్ విద్యా సంస్థల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోసన్న ప్రార్థనా మందిరం సీనియర్ పాస్టర్లు జాన్ వెస్లీ, అబ్రహంల ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమైంది. సమాజంలో అందరూ ప్రేమ, దయా గుణంతో జీవిస్తే సమస్యలు లేని జీవనం సాధ్యమవుతుందని పాస్టర్లు వెస్లీ, అబ్రహంలు అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు, గుడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు మానవాళికి ఆశీర్వాదాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫాదర్లు, పాస్టర్లు పాల్గొన్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రంగా అల్లవరం హైస్కూల్



అల్లవరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ కృష్ణమోహన్

అల్లవరం: స్థానిక ఉన్నత పాఠశాలలో 135వ పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ కేంద్రాన్ని మండల పరిషత్ అధికారి కృష్ణమోహన్ బుధవారం పరిశీలించారు. రిటర్నింగ్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బ్యారీకేడ్స్, సైనేజ్ బోర్డులు, ఓటింగ్ కంపార్ట్‌మెంట్ వంటి సదుపాయాలను ఆయన పరిశీలించారు. మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట కార్యదర్శి రాజమోహన్, వీఆర్‌ఓలు రాయుడు వెంకటరెడ్డి, చంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి దేశభక్తి గీతాలపై శిక్షణ

యానాం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో గురువారం నుంచి 28వ తేదీ వరకు మూడు రోజుల పాటు దేశభక్తి గీతాలను ఆలపించడంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బుధవారం గౌరవఅధ్యక్షుడు దాట్ల దేవదానంరాజు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులు సురేష్, కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఏఓ మునిస్వామి ప్రారంభిస్తారని అధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు, సమతా కన్వీనర్ కాశి కరుణ, ప్రధాన కార్యదర్శి డి.త్రిమూర్తులు, కోశాధికారి కె.వి.వి.సత్యనారాయణ తెలిపారు.

నేడు గురుకులంలో ప్రవేశానికి పరీక్షలు

అమలాపురం రూరల్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ అమరావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రవేశానికి గురువారం పరీక్షలు నిర్వహిస్తున్నట్టు డీవైఈఓ గుబ్బల సూర్య ప్రకాశ్‌రావు తెలిపారు. 5, 6, 7, 8 తరగతుల ప్రవేశానికి అమలాపురం జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏపీఆర్జేసీ, ఏపీ ఆర్‌డీసీలకు సంబంధించి మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకూ ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలు జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలు ఉన్నత పాఠశాలలోనూ, మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ వెత్సవారి అగ్రహారం వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన నిర్వహిస్తామన్నారు. పరీక్షల కోసం ఏర్పాట్లు అన్నీ సిద్ధం చేశామన్నారు. విద్యార్థులు ఈ పరీక్షలకు గంట ముందు హాజరు కావాలని డీఈవో కుమలకుమారి, జిల్లా కోఆర్డినేటర్ డీ ఎస్ బి.శంకరరావు కోరారు. విద్యార్థులకు ఈ పరీక్ష సెంటర్ కోసం 8712625080 నంబర్‌ను సంప్రదించవచ్చని సూర్యప్రకాష్‌రావు వివరించారు.

జగన్‌తోనే ప్రజల సంక్షేమం

- రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలి
- మంత్రి విశ్వరూప్
- చినగాడవిల్లి, పెదగాడవిల్లి, మునిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



చినగాడవిల్లిలో ఓటర్లకు అభివాదం చేస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మంత్రి విశ్వరూప్



చినగాడవిల్లిలో ఓటర్లకు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి విశ్వరూప్

ఉప్పలగుప్తం: జన్మభూమి కమిటీల ఆరాచకాలకు అడ్డుకట్ట పడి ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలంటే మన రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రిగా కావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ అన్నారు. మండలంలోని చిన గాడవిల్లి, పెదగాడవిల్లి, మునిపల్లి గ్రామాల్లో బుధవారం తనయుడు కృష్ణారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగన్ పరిపాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా పెద్దపీట వేస్తున్నారన్నారు. దానిలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలలో 45 నుండి 60 ఏళ్ల వయస్సు కలిగిన మహిళలకు ఏటా రూ.18,750లను ప్రతి ఒక్కరికి రూ.75000 అందించి నాలుగు విడతలుగా అందించి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా కాపు నేస్తం పేరుతో 45 నుంచి 60 సంవత్సరాల కాపు మహిళలకు ప్రతి ఏటా రూ.15000 కాపు నేస్తం అందిస్తున్నారన్నారు. దీనితో మహిళలు ఏదొక వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబ పోషన భారం కాకుండా చూసుకుంటున్నారన్నారు. కుల, మత, పార్టీల భేదం లేకుండా ప్రతీ ఒక్కరికి మంచి చేస్తున్న మన జగనన్నను గెలుపించుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో టీడీపీకి చెందిన కీలక నాయకుడు చప్పిడి శ్రీను మంత్రి విశ్వరూప్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు, సర్పంచ్‌లు బద్రి బాబ్జి, గుద్దటి వెంకట మహాలక్ష్మి, యర్రంశెట్టి రామచంద్రరావు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుద్దటి నాగరాజు, కామిశెట్టి ఏసు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, వైఎస్సార్ ఉద్యానవన బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కుంచే రమణారావు, నిమ్మకాయల దుర్గారావు, పెయ్యల కొండబాబు, గంటి సత్యనారాయణ, పరిమి రాధాకృష్ణ, వంటెద్దు వెంకన్నాయుడు, మోటూరి సత్యంకాపు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విశ్వరూప్ కుటుంబీకుల ప్రచారం

అమలాపురం టౌన్: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌తోపాటు ఆయన సతీమణి బేబీ మీనాక్షి, కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బేబీ మీనాక్షి అమలాపురం ఒకటో వార్డులో, కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ 13వ వార్డులో గురువారం ఉదయం నుంచి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్టు పట్టణ పార్టీ అధ్యక్షుడు సంసాని బులినాని తెలిపారు. మంత్రి విశ్వరూప్ ఇప్పటికే పట్టణంలో రెండు రోజులు ప్రచారం పూర్తి చేశారు. ఎన్నికల్లో విశ్వరూప్‌ను మరోసారి గెలిపించాలని పట్టణ ఓటర్లను వారు అభ్యర్థిస్తూ గురువారం నుంచి ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 1వ వార్డు నుంచి 12వ వార్డు వరకూ బేబీ మీనాక్షి, 13వ వార్డు నుంచి 30వ వార్డు వరకూ డాక్టర్ శ్రీకాంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు పట్టణ గృహసారథుల కన్వీనర్ ఈతకోట శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో ఆయా వార్డుల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం చూసి ఓటేయండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ సతీష్ కుమార్
- ఐ.పోలవరంలో ఎన్నికల ప్రచారం

ఐ.పోలవరం: జగనన్న పాలనలో జరిగే సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ తన ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేయాలని ముమ్మిడివరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ కోరారు. బుధవారం ఆయన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దంతులూరి రాఘవరాజు ఇంటి నుంచి బాణాపురం, పెదమడి, ఎస్సీపేట, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్డు, హైస్కూల్ రోడ్డు, బీసీ పేట గ్రామాల్లో పర్యటించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిచారు. ఈసందర్భంగా పొన్నాడ మాట్లాడుతూ నవరత్నాలు లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ప్రజలకు మరింత మేలు జరగాలన్నా మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పితాని బాలకృష్ణ మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతి రాజు, జెడ్పీటీసీ ముదునూరి సతీష్ రాజు, సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, విత్తనాల శ్రీనివాసరావు, కాశి బాలముని కుమారి, బొంతు వంశీ, తోట మాణిక్యం, కాటం సత్తిరాజు, దొమ్మేటి దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఫ్యాన్ గాలిలో పొత్తుల కూటమి గల్లంతు



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్



కండువాలు వేసి పార్టీలోకి స్వాగతిస్తున్న పితాని బాలకృష్ణ

కొమరగిరిలో పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక

ఐ.పోలవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి పొందిన ప్రజాభిమానం గాలిలో పొత్తులతో కూడిన టీడీపీ కూటమి కొట్టుకుపోవడం ఖాయమని సిట్టింగ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ముమ్మిడివరం నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. ఐ.పోలవరం మండలం కొమరగిరిలో సుమారు 100 మంది టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వీధి వంశీ పవన్, వీధి విజయ్, కె.స్వామి చక్రధర్, గుర్రాల మనికుమార్, గుత్తాల సురేష్, కుంచే శ్యామ్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులకు ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, ఎంఎల్సీ బొమ్ము ఇజ్రాయిల్‌లు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, కాశి బాలమునికుమారి, ఏలూరి ఆదినారాయణ, సఖిలే వెంకటేశ్వరావు, జెడ్పీటీసీ ముదునూరి సతీష్ రాజు, ఈత కొండబాబు, వీధి శేఖర్, నవుడూరి సంతప్, వీధి ప్రభుదాస్, లంక లాజర్, రేవు రెడ్డిబాబు, కె.వెంకటేశ్వరావు, కృష్ణ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో 50 మంది చేరిక

తాళ్లరేవు: స్థానిక మాధవరాయునిపేటలో 50 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక నాయకులు గుత్తుల శ్రీను, పిల్లి పరదేశరావు, పెంకే లోవరాజు, సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 50 మందికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికలల్లో ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, శెట్టిబలిజ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరో రోజు పది నామినేషన్లు దాఖలు



ఆర్‌పీఐ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న దడాల రామకృష్ణ

ముమ్మిడివరం: స్థానిక అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఆరో రోజు బుధవారం పది నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ఆయన భార్య నీరజ ఇరువురు మరోసారి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థిగా పార్వతీదేవి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. తెలుగు నవగర్జన పార్టీ తరపున మల్లాడి కృష్ణారావు, బహుజన సమాజ్ పార్టీ తరపున వాకపల్లి భీమారావు, ఫిరమిడ్ పార్టీ తరపున రాజిరెడ్డి మహాలక్ష్మి, ఆర్‌పీఐ పార్టీ తరపున దడాల రామకృష్ణ, ఇండిపెండెంట్ అభ్యర్థిగా చీకురుమిల్లి రవికుమార్, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పాలెపు ధర్మారావు, పాలెపు లక్ష్మీ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మధన్‌మోహనరావుకు అందజేశారు.

విద్యార్థులు లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

డీఈఓ కమలకుమారి



విద్యార్థులను సత్కరిస్తున్న డీఈఓ, తదితరులు



ప్రశాంతిని సత్కరించి అభినందిస్తున్న డీఈవో కమలకుమారి

ముమ్మిడివరం: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.కమలకమారి పేర్కొన్నారు. మండలంలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను, తల్లి దండ్రులను, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆమె సత్కరించారు. మండలంలో 589 మార్కులు సాధించిన కాగిత భానుప్రకాష్, 584 మార్కులు సాధించిన కముజు నిత్యకల్యాణి, 582 మార్కులు సాధించిన గుత్తుల కనక మహాలక్ష్మిల తల్లిదండ్రులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. ఈసందర్భంగా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ నక్కా సురేష్, మండల విద్యాశాఖాధికారులు బొజ్జా రమణశ్రీ, ఆర్. ఉదయ భాస్కరరావు తదితరులుపాల్గొన్నారు.

అమలాపురం టౌన్: ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటిన స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని బద్రి ప్రశాంతిని డీఈవో ఎం.కమలకుమారి బుదవారం అభినందించారు. ప్రశాంతి పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి అమలాపురం టౌన్ ఫస్ట్‌ను కై వసం చేసుకోవడం అభినందనీయమని డీఈవో కమలకుమారి అన్నారు. ముమ్మిడివరం డీఈవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేత ప్రశాంతిని డీఈవో కమలకుమారి ఘనంగా సత్కరించి అభినందిచారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. గౌరీశంకర్, ఉపాధ్యాయుడు పమ్మి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని ప్రశాంతిని పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్, సభ్యులు, విద్యార్థులు కూడా అభినందించారు.

విద్యార్థికి సత్కారం



మండల రెండో స్థానంలో నిలిచిన దివ్యతేజశ్రీని శాలువాతో సత్కరించిన ఉపాధ్యాయుల బృందం

అల్లవరం: ఇటీవల విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో 571 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన అల్లవరం ఉన్నత పాఠశాల విద్యార్థి కడలి దివ్యతేజశ్రీని పాఠశాల హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వరరావు హైస్కూల్లో మంగళవారం శాలువాతో సత్కరించారు. 555 మార్కులతో పాఠశాల స్థాయిలో రెండో స్థానంలో నిలిచిన నార్ని మోక్షజ్ఞ, 547 మార్కులతో మూడో స్థానంలో నిలిచిన ఈటి సత్యసాయి నాగలక్ష్మిలను హెచ్‌ఎం, ఉపాధ్యాయుల బృందం శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు తాళ్లరేవులో పొన్నాడ ప్రచారం

తాళ్లరేవు: ముమ్మిడివరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ గురువారం తాళ్లరేవులో గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొనాల్సిందిగా పార్టీ మండల అధ్యక్షుడు కాద గోవిందకుమార్ కోరారు.

27 నుంచి స్కూల్ గేమ్స్ చాంపియన్‌షిప్ పోటీలు

యానాం: డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీల్లో పుదుచ్చేరిలో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ స్పోర్ట్స్ అండ్ యూత్ ఎఫైర్స్ వి.వైద్యనాథన్ నుంచి ఉత్తర్వులు వచ్చాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ పాము సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్, క్యారమ్స్, బాస్కెట్‌బాల్, హాకీ, కోకో, కబడ్డీ వాలీబాల్, రోలర్‌స్కేటింగ్, హ్యాండ్‌బాల్, చెస్, యోగాసన పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. జోన్–8లో ఉన్న యానాం ప్రాంతాల క్రీడాకారులు సుమారు 266 మంది పాల్గొంటున్నారని వీరిలో 192 మంది బాలురు, 74 మంది బాలికలు ఉన్నారన్నారు. వీరంతా ఈనెల 25 బుధవారం స్థానిక ఎంజీజీబీహెచ్ స్కూల్ నుంచి కాకినాడ వెళ్లి అక్కడ నుంచి ట్రైన్‌లో పుదుచ్చేరికి బయలుదేరతారన్నారు. వీరితో పాటు పీఈటీలు ఈటీలు నక్కల సుబ్బన్న, కె.భాస్కర్, ఐవీకే మోహన్, వి.సన్యాసిరావు, జె.చంద్రశేఖర్, వి.వరప్రసాద్, ఎస్.విష్ణుమూర్తి, సీహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొంటారన్నారు.

మాదిగలు వైఎస్సార్ సీపీ వెంటే..

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



కొమరగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

ఐ.పోలవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న మాదిగలు అంతా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం కొమరగిరి గ్రామంలో సీనియర్ మాదిగల ముఖ్య నాయకుల సమావేశం బుధవారం వీధి శేఖర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ కొంత మంది దండోరా నాయకులు వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఓ కూటమికి మాదిగలంతా కట్టుబడి ఉన్నారని ప్రచారం చేసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గత 30 సంవత్సరాల నుంచి మాదిగలను మోసం చేస్తున్న చంద్రబాబుని ఈ ఎన్నికల్లో మాదిగలు నమ్మే స్థితిలో లేరన్నారు. మాదిగలంతా కూటమికి వ్యతిరేకంగా పని చేస్తూ వైఎస్సార్ సీపీ విజయమే మాదిగల లక్ష్యంగా పని చేయడానికి గ్రామ గ్రామాల్లో పర్యటిస్తూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌ను, ఎంపీ స్థానానికి రాపాక వరప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొంటామన్నారు. ఈకార్యక్రమంలో లంక ఏడుకొండలు, బడుగు శ్రీను, ఎస్.సంపత్, ఆకుమర్తి కృష్ణ, వీధి రవిబాబు, వీధి వీరాస్వామి, సవరపు కన్నబాబు, జొన్నాడ అజయ్, కత్తుల సుదర్శన్, లంక మరియమ్మ, ఎ.ప్రత్యూష, వీధి శృతి, వీధి ప్రభుదాస్, వీధి విజయ్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించండి



ప్రచారంలో పార్టీ కరపత్రాలను పంచుతున్న పొన్నాడ తల్లి రామానుజమ్మ, సతీమణి నీరజ

కాట్రేనికోన: రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంనకు అండగా నిలిచి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని అతని తల్లి రామానుజమ్మ పిలుపునిచ్చారు. బుధవారం ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన పొన్నాడ కుటుంబ సభ్యులకు బలుసుతిప్ప గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఓఎన్‌జీసీ సంస్థ నుంచి రావలసిన నష్టపరిహారంను మీ బిడ్డ రాబట్టడంతో ఆర్థికంగా బలపడ్డామని, బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్త చేస్తున్నారన్నారు. అనంతరం పొన్నాడ కుటుంబ సభ్యులు ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలు పంచుతూ రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. బలుసుతిప్ప గ్రామ దేవత కామేశ్వరమ్మను పొన్నాడ కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ప్రచారంలో సర్పంచి మల్లాడి ఏడుకొండలు, ఆదినారాయణ, మాజీ సర్పంచి ఇసుకపట్ల శ్రీనుబాబు, తిరుమాని సత్తిబాబు, ఓలేటి సతీష్, కామాడి గంగాద్రి, సంగాని సముద్రుడు, పెమ్మాడి రాముడు, సంగాని చిన్ని, కోలాటి సత్యం, శేషాద్రి తదితరులు ఉన్నారు.

పది పరీక్షల్లో టాపర్లకు అభినందనలు



విద్యార్థులను సత్కరించిన ఆర్‌ఏఓ మునిస్వామి



కౌశిక్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యానాం: నియోజకవర్గ పరిధిలో పదో తరగతిలో రీజినల్ స్థాయిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను బుధవారం ఆర్ఏఓ మునిస్వామి సత్కరించారు. స్థానిక ఆర్ఏఓ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఎస్ ఆదర్శకుమార్(586 మార్కులు), టి హర్షిత(583 మార్కులు), చరిష్మ(582 మార్కులు) ను దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యారంగంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్ టీవీఎస్ఎస్‌వీ ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: టెన్త్‌లో 588 మార్కులు సాధించిన విద్యార్థిని వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం సత్కరించారు. స్థానిక గోపాల్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పేర్ని ఆదినారాయణ మూర్తి కుమారుడు సువేంద్ర కౌశిక్ టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించినందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, దొరబాబు, రెడ్డి నాగేశ్వరరావు, దడాల జగదీశ్వరరావు, చోడి శ్రీరామ్మూర్తి దుశ్సాలువాతో సత్కరించి అభినందించారు.